సూర్య
www.suryaa.com
ఆదివారం 15 ఫిబ్రవరి 2026


మహాశివరాత్రి వేల మహాశివ తేజస్సుతో నిండిన కార్యక్రమంలో పాల్గొని

# జీవితాన్ని శివమయం చేసుకొని తరించండి

**నిర్మల్ ప్రతినిధి ఫిబ్రవరి 14,సూర్య మేజర్ న్యూస్.** మహదేవ్ శక్తి సంస్థాన్ ట్రస్ట్ నిర్వహణలో, శివసాక్షాత్కారం పొందిన మహాయోగి శివరాజయోగి కృష్ణస్వామీజీ పవిత్ర మార్గదర్శనంలో, రాజశ్యామల పీఠం, నిర్మల్ లో మహాశివరాత్రి వేడుకలు -- 2026 భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించబడనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**ఈ మహా శైవోత్సవంలో**

15 అడుగుల మహాలింగ దర్శనం, ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనం, మహాశివరాత్రి రోజున భక్తులు ఏ సమయంలోనైనా స్వయంగా అభిషేకం చేసుకునే అరుదైన అవకాశం కల్పించబడుతోంది. సాయంత్రం 6 గంటల నుంచి శివ జాగరణ కార్యక్రమాలు ప్రారంభమై, శివ--పార్వతుల కళ్యాణం, 11 అడుగుల టెంకాయతో ప్రత్యేక పూజలు, లింగ చర ప్రతిష్టాపన, 100 గోమయ లింగాల చర ప్రతిష్టాపన ,



భక్తులచే కోటి భస్మార్చన , దీపోత్సవం వంటి విశేష కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి. అలాగే మహామృత్యుంజయ మంత్ర పారాయణంతో శక్తివంతం చేసిన మహా మృత్యుంజయ భోజ్ పత్ర యంత్రం భక్తులకు ప్రసాదంగా వారి ఇంటికి అందజేయడం ఈ వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. శివరాజయోగి ప్రత్యేకంగా నిర్వహించే గురుప్రాణ లింగ దీక్ష, ఓం నమఃశ్శివాయ మహా ప్రాణోపదేశం, శివతత్త్వంపై ప్రవచనం, లింగోద్భవ ఘట్టం, ఆధ్యాత్మిక నృత్యాలు తదితర కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని కలిగించనున్నాయి.ఈ మహా శివ తేజస్సుతో నిండిన కార్యక్రమంలో పాల్గొని జీవితాన్ని శివమయం చేసుకోవాలని భక్తులందరినీ నిర్వాహకులు ఆహ్వానించారు.

వేదిక : రాజశ్యామల పీఠం, నిర్మల్

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8125861569.

## గ్రామ సమైక్య భవనాల నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్లు

**పెంచికల్ పేట్, ఫిబ్రవరి14, సూర్య మేజర్ న్యూస్:**

పెంచికల్ పేట్ మండలంలోని చెడ్వాయి, దరోగపల్లి గ్రామపంచాయతీలోని చెడ్వాయి, కొత్తగూడెం, దరోగపల్లి గ్రామంలో ఈజీఎస్ నిధులతో మంజూరైన గ్రామ సమైక్య భవనలు,వంట గదుల నిర్మాణానికి శనివారం సర్పంచ్లు చౌదరి



శ్రీనివాస్,బొట్టుపల్లి క్రిష్ణవేణి హరీష్ కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గ్రామ సమైక్య భవనం ద్వారా మహిళా సంఘాలు స్వయం సహాయక సంఘాలు గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు ఒక కేంద్రంగా మారుతుందని, అలాగే భవన నిర్మాణం పూర్తయ్యాక గ్రామానికి మరింత ఉపయోగకరంగా ఉంటుందని, గ్రామపంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్లు,వార్డు సభ్యులు, నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన బెల్లంపల్లి కౌన్సిలర్లు

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ బలం పెరిగింది. కేటీఆర్ సమక్షంలో గులాబీ గూటికి ముగ్గురు కౌన్సిలర్లు బెల్లంపల్లి మున్సిపాలిటీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. మున్సిపాలిటీలో హంగ్ పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో, పలువురు కౌన్సిలర్లు కే.టి.ఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందిన 26వ వార్డు కౌన్సిలర్ కుమారస్వామి, 30వ వార్డు స్వతంత్ర కౌన్సిలర్ శంకర్ సింగ్ అధికారికంగా బీఆర్ఎస్ లో చేరారు. వీరికి కేటీఆర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే బీజేపీకి చెందిన 34వ వార్డు కౌన్సిలర్ రామ్మూర్తి కేటీఆర్ ను కలిసి బీఆర్ఎస్కు మద్దతు ప్రకటించడంతో బెల్లంపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ బలం పెరిగింది. బెల్లంపల్లి మున్సిపల్ పీఠంపై ఆధిపత్యం సాధించేందుకు మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అవసరమైన సంఖ్యా బలాన్ని పెంచుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు నేతలు పేర్కొంటున్నారు. తాజా చేరికలతో బెల్లంపల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ జెండా ఎగరవేయడానికి సన్నద్ధమవుతున్నట్లు స్పష్టమవుతోంది.

## సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు జడ్పీహెచ్ఎస్ విద్యార్థి ఎంపిక

**పెంచికల్ పేట్, ఫిబ్రవరి14, సూర్య మేజర్ న్యూస్:**

జిల్లా స్థాయిలో నిర్వహించిన పి.ఎం.శ్రీ పాఠశాలల క్రీడా పోటీల్లో వాలీబాల్ క్రీడలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ప్రధాన ఉపాధ్యాయురాలు విజయనిర్మల తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడల్లో పాఠశాలకు చెందిన టి సాయికుమార్ 400 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం పొంది రాష్ట్రస్థాయిలో పరుగుపందెంలో పాల్గొనడానికి ఎంపికైనట్లు ఆమె తెలిపారు. 600 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానం సాధించిన దివాకర్ ను, సిహెచ్ ఆకాష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు

## భూమి పూజ చేసిన ఆడే గజేందర్.

**నేరడిగొండ ఫిబ్రవరి 14 సూర్య మేజర్ న్యూస్.** బజార్ హత్నూర్ మండలంలోని గిర్నూర్ ( కొత్తపల్లి) జవహర్ నగర్ గ్రామాలలోని ప్రభుత్వ



పాఠశాలలకు శనివారం బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఆడే గజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి చేయడం తమ లక్ష్యం అని ఆడే గజేందర్ అన్నారు. అలాగే విద్యార్థుల భద్రత దృష్ట్యా పాఠశాల చుట్టు ప్రహరీ గోడ కూడా నిర్మాణం అవసరమని తెలియజేశారు. పాఠశాల ప్రాంగణం సురక్షితంగా ఉండటం వలన విద్యార్థులు సురక్షితంగా ఉంటారని అలాగే మంచి వాతావరణంలో చదువుకునే అవకాశం లభిస్తుందని ఆడే గజేంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో గిర్నూర్ సర్పంచ్ ప్రియాంక భూమేష్, బజార్ హ త్నూర్ మండల అధ్యక్షులు జల్కే పాండురంగ్, నాయకులు మూర్ఖండ్ సర్పంచ్ తోడుసమ్ నాందేవ్, ఓల్డీ సర్పంచ్ అనిత రామ్ కిషన్ నాయక్, కళ్లెం విట్టల్, సూర్యవంశీ పాండురంగ, పద్వాల్ రాజు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, యం. డి సద్దాం, సయ్యద్ సల్మాన్ భవన దేవేందర్,గోల్ల నాగు రమేష్ , గ్రామ ప్రజలు నాయకులు తదితరులు ఉన్నారు.

## షి టీమ్ డెకాయ్ ఆపరేషన్

**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 14,సూర్య మేజర్ న్యూస్ :**



మంచిర్యాల పట్టణం లోని రాముని చెరువు పార్క్ , బస్ స్టాండ్ ల వద్ద వెకిలి చేష్టలు చేస్తున్న ఐదుగురు ఆకతాయిలను పట్టుకున్న మంచిర్యాల జిల్లా షి టీమ్. మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధి మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఆధ్వర్యంలో రాముని చెరువు పార్క్, బస్ స్టాండ్ ల వద్ద ప్రేమికుల రోజుని పురస్కరించుకుని వెకిలి చేష్టలు చేస్తున్న ఐదుగురు ఆకతాయిలను మంచిర్యాల షి టీమ్ సిబ్బంది డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించి,హెచ్చరించడం జరిగింది అని మంచిర్యాల షి టీమ్ ఎస్సై ఉషారాణి తెలిపారు.ఎవరైన విద్యార్థినులను ఆకతాయిలు వేధింపులకు గురైనట్లయితే వెంటనే డయల్ 100, రామగుండం షీ టీం నెంబర్ 6303923700,ఫోన్ చేసి లేదా వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చునుషి టీమ్ ఎస్సై ఉషారాణి తెలిపారు.ఈ డెకాయ్ ఆపరేషన్ లో ఎస్ ఐ వెంట షీ టీం సిబ్బంది శ్రవణ్, సతీష్, జ్యోతి, శ్రీలత లు పాల్గొన్నారు.

# గెలుపు....ఓటమి...

**- ఎన్నికల్లో భారీగా ఖర్చు చేసినా ఓడిపోయిన అభ్యర్థులు**

**- సొంత పార్టీలోని అంతర్గత కుమ్ములాటలే ఓటమికి ప్రధాన కారణమని విశ్లేషణ**

**- ఓడిన ప్రజల వెంబడే ఉంటాం అంటున్న నాయకులు**

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్**

ఎన్నికల్లో గెలుపు ఓటమిని నిర్ణయించేది డబ్బుదే కీలకపాత్ర అన్న నానుడిని తలకిందులు చేస్తూ తాజాగా జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు పలు ఆసక్తికర దృశ్యాలను ఆవిష్కరించాయి. కార్పొరేటర్ మేయర్, ఛైర్మన్ పీఠాలపై కన్నేసి, లక్షలాది రూపాయలు ఖర్చు చేసినా.. కనీసం సొంత వార్డులో కూడా గెలవలేక పలువురు నేతలు చతికిలపడ్డారు. పార్టీలకు మెజారిటీ స్థానాలు దక్కినా, కీలక అభ్యర్థులు ఓడిపోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఓడిన అభ్యర్థులు కొందరు రాజకీయాలకు దూరంగా ఉంటామని అంటుంటే ప్రజల వెంబడే ఉంటూ అభివృద్ధికి తోడ్పడుతూ రాజకీయ భవిష్యత్తును మార్చుకునే పనిలో పడ్డారు.

**వర్గపోరు, వెన్నుపోటు....**

ఈ ఫలితాలపై రాజకీయ విశ్లేషకులు ఆసక్తికరమైన కారణాలను పేర్కొన్నారు. ప్రత్యర్థి పార్టీల కన్నా సొంత పార్టీలోని వర్గపోరు, వెన్నుపోటు రాజకీయాలే ఈ ఓటములకు ప్రధాన కారణంగా విశ్లేషించారు. డబ్బు, ప్రలోభాల కన్నా స్థానిక సమస్యలు,అభ్యర్థి వ్యక్తిగత ప్రతిష్టకే ఓటర్లు ప్రాధాన్యమిచ్చారని ఈ ఫలితాలు స్పష్టం చేశాయి.

**ప్రజల కష్టసుఖలో వెన్నంటే ఉంటా...**

**ఓడిన నాయకులు..**

ఓటు వేసి వెన్నంటే ఉన్న ప్రతి ఒక్కరికి పేరు పేరున అభ్యర్థులు ధన్యవాదాలు తెలిపారు. ప్రజల కష్టసుఖలో వెన్నంటే ఉంటామంటు డివిజన్ అభివృద్ధికి తోడ్పడుతానని మాట ఇచ్చారు.ఈ ఐదేళ్లు మేము చేసే సేవలను చూసి వచ్చే ఎన్నికల్లో ప్రజలే మమ్మల్ని కచ్చితంగా గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు బహుమతులు ప్రధానం

**పెంచికల్ పేట్, ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్:**

పెంచికలపేట మండల కేంద్రంలోని పీఎం జెడ్పీఎస్ఎస్ పెంచికలపేట పాఠశాలలో బ్యాంకింగ్ లిటరసీ కార్యక్రమంలో భాగంగా బ్యాంకులు అందించే వివిధ సేవలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు శనివారం నిర్వహించారు.





పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయనిర్మల,ఉపాధ్యాయులు యాదగిరి,ఈశ్వరరావు, లక్ష్మీ, భారతి,ఉజ్వల, భాగ్యశ్రీ,పిడి నాగరాణి, ఆత్మారామ్, సమ్మయ్య, షేక్ బదే సాహెబ్,సంతోష్, విజయ్, మౌనిక పాల్గొన్నారు.

## మహా శివరాత్రి కి ముస్తాబైన ఆలయాలు.

**ఆసిఫాబాద్,పెంచికల్ పేట్, ఫిబ్రవరి 14,సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం జరిగే మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రముఖ శివాలయాలు అన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్నాయి.పెంచికల్ పేట్ లోని వీరభద్ర స్వామి దేవాలయం,ఎల్లూర్ లోని శివాలయం, ఈస్గాం శివ మల్లన్న ఆలయం, వాంకిడిలోని పురాతన శివాలయం, రెబ్బెన మండలం లోని నంబాల గ్రామంలో ఉన్న ప్రసన్న పరమేశ్వర శివాలయం, ఆసిఫాబాద్ లోని సందీప్ నగర్ లో గల శివాలయం తో పాటు చిర్రకుంట గ్రామంలోని శివ మల్లన్న ఆలయం, బూర్గుడ గ్రామంలో ఉన్న శివాలయం తో పాటు మరికొన్ని చోట్ల శివలింగాలు ఉన్న ప్రాంతాల్లో ఆలయాలను ముస్తాబు చేస్తున్నారు. ఆయా ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజా కార్యక్రమాలు, శివపార్వతుల కళ్యాణం రాత్రి నుండి ఉదయం వరకు భజన కార్యక్రమాలు చేపట్టేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు లు ఏర్పాటు చేశారు.





### కాంగ్రెస్ గుండాల పై చర్యలు తీసుకోవాలనీ

# డిసిపికి ఫిర్యాదు చేసిన బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు

**మంచిర్యాల టౌన్,ఫిబ్రవరి14,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ గుండాలు బీజేపీ అభ్యర్థుల పట్ల, కార్యకర్తల పట్ల వ్యవహరించిన తీరు, బహిరంగంగా బెదిరింపులకు పాల్పడిన వారి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ మంచిర్యాల డీసీపీ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గూండాలు బహిరంగంగా కత్తులతో బిజెపి అభ్యర్థులు, కార్యకర్తల పట్ల తీవ్రమైన బెదిరింపులతో తల్వార్లు, కత్తులతో దాడులకు దిగే ప్రయత్నం చేశారు అని అన్నారు. బిజెపి అభ్యర్థి దేగ బాపు, వారి కార్యకర్తలపై దాడులకు దిగే ప్రయత్నం చేశారు అని పేర్కొన్నారు. హైటెక్ సిటీలో బిజెపి అభ్యర్థి భర్త సురభి రవి నీ, వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకుడు కిషోర్ రావు బహిరంగ బెదిరింపులకు దిగారు అని అన్నారు. హమాలివాడలో 56వ డివిజన్ కార్పొరేటర్ నల్ల శంకర్ వారి అనుచరులతో బిజెపి నాయకులు ఆకుల సంతోష్, సాతిని రాజు ను బెదిరింపుల గురి చేశారని అన్నారు. దొరగారి పల్లెలో బిజెపి అభ్యర్థి, కార్యకర్తలను బెదిరింపులకు



గురి చేశారన్నారు. కేవలం ఈ డివిజన్లోనే కాకుండా, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లో కాంగ్రెస్ గుండాలు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు, కార్యకర్తల పట్ల తీవ్రమైనటువంటి బెదిరింపులకు గురిచేస్తూ, బహిరంగ దాడులకు పాల్పడే విధంగా వ్యవహరించారని డిసిపి భాస్కర్ కి వివరించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో అన్ని డివిజన్లో కాంగ్రెస్ గుండాలు బిజెపి నాయకులను,కార్యకర్తలను బెదిరింపులకు పాల్పడ్డారని, మచ్చుకు కొన్ని సంఘటనలు మాత్రమే మీ దృష్టికి తీసుకు వస్తున్నామని డిసిపితో స్పష్టం చేశారు. మంచిర్యాల్ లో ఉన్న ప్రశాంతమైన వాతావరణం చెడగొట్టి గూండా, రౌడీ రాజ్యం చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. దీనికి అడ్డుకట్ట వేసి, ఎవరైతే బహిరంగ దాడులకు, బెదిరింపులకు పాల్పడ్డారో వారిపట్ల చర్యలు తీసుకొని, ముందు ముందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిసిపికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### విశ్వనాథ మహర్షి సౌజన్యంతో

# ఆయుర్వేద వైద్య శిబిరం

**మందమర్రి, ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్.**

మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద, హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో ఈ నెల 17 వ



తారీఖు (మంగళవారం) ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సింగరేణి యాజమాన్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంత వాసుల ఆరోగ్య సౌకర్యార్థం ఈ నెల 17 వ తారీఖున మంగళవారం ఏరియాలోని సీఈఆర్ క్లబ్ లో ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. కీళ్లు, మోకాళ్ల నొప్పులు, బిపి, షుగర్, పక్షవాతం, అజీర్ణం, మలబద్ధకం, అస్తమా, స్త్రీ సంబంధిత, దీర్ఘకాలిక వ్యాధులకు (మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద, హైదరాబాద్) ఆయుర్వేద వైద్యులు విశ్వనాథ మహర్షి సౌజన్యంతో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని, ఈ వైద్య శిబిరానికి ఇంతకు మునుపు హాజరైన వారు, కొత్తగా వైద్యం కోసం వచ్చే వారు అందరూ హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ప్రత్యక్షంగా అవగాహన కల్పించడం కోసమే విద్యార్థులను క్షేత్ర పర్యటనకు తీసుకెళ్ళాం - ప్రిన్సిపల్ శ్రీదేవి

**కాగజ్నగర్, ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్ :**

కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు శుక్రవారం క్షేత్ర పర్యటనలో భాగంగా మహారాష్ట్రలోని విసాపూర్ లో గల బొటానికల్ గార్డెన్ సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి తెలిపారు. కళాశాల వృక్ష మరియు జంతు శాస్త్ర విభాగాలకు చెందిన విద్యార్థులు ఈ పర్యటనలో పాల్గొని పలు విషయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి మాట్లాడుతూ ఇలాంటి క్షేత్ర పర్యటనల వల్ల విద్యార్థులకు ఆయా అంశాలపై ప్రత్యక్ష అవగాహన ఏర్పడుతుందని పేర్కొన్నారు. బొటానికల్ గార్డెన్



లో ఏర్పాటు చేసిన వివిధ సైన్స్ పరికరాలపై ప్రిన్సిపాల్ విద్యార్థులకు వివరించారు. అనంతరం కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ వి.దేవేందర్ రెడ్డి విద్యార్థులకు వివిధ ఔషధ,ఆర్థిక ప్రాముఖ్యత గల మొక్కల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బొటానికల్ గార్డెన్ లోని జీవ వైవిధ్యం గురించి జంతుశాస్త్ర అధ్యాపకులు బి.వెంకటేశం వివరించగా, మహారాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక నిర్మాణాలు,వారసత్వ సంపద గురించి తెలుగు, హింది విభాగాధిపతులు డా.డి.లక్ష్మీనరసింహం, డి.జనార్ధన్ విద్యార్థులకు తెలియజేశారు. ఈ క్షేత్ర పర్యటనలో అధ్యాపకులు డా.ఇ.శారద, బి.వెంకటేశం,మల్లిఖార్జున్,నర్సింగరావు పాల్గొన్నారు.

# అమరవీరులకు యువకుల నివాళులు

**నెన్నెల ,ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ఆవడంలో శనివారం పూల్వమా దాడిని గుర్తుచేస్కొని వీర మరణం పొందిన జవాన్లకు యువకులు స్థానికులతో కలిసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 14 ఇదే రోజున



దేశ ప్రగతి,భవిష్యత్తు కోసం కుటుంబాలను సైతం వదిలి ప్రజలకు రక్షణ కవచంలా నిత్యం అండగా విధులు నిర్వహిస్తున్న ఆర్మీ జవాన్ల సేవలు గొప్పవని కొనియాడారు. ప్రతి యువత దేశ సేవకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆర్మీ జవాన్లకు ప్రత్యేకమైన గౌరవాన్ని ఇవ్వాలని యువతకు స్ఫూర్తి దాయకంగా వారి సేవలను గుర్తుచేయాలని ఆకాంక్షించారు. ప్రజా సేవలో తమ వంతు సేవ చేయడానికి ముందుంటానన్నారు. ప్రజల్లో మనవత్వ విలువలను మెరుగుపర్చి శాంతియుత వాతావరణం నెలకొల్పుతామని ప్రజలు యువత సహకరించాలన్నారు. అనంతరం ఛత్రపతి శివాజీ జయంతిని నిర్వహించారు. ఆయన పోరాట స్ఫూర్తి ని చాటిచెప్పారు. కార్యక్రమంలో యువ నాయకుడు ఎల్కాటూరి అనిల్ కుమార్, ఓరేం హరీష్, నీరటి ఆకాష్,సంకే రాకేష్, సంకే శ్రీకాంత్, వేల్పుల సన్నీ, దుగుట ఉపేందర్, నీరటి తేజు, అసాధి రాకేష్,గుమ్ముల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపూర్ కు పూర్వ వైభవం రావాలని పూజలు - మందమర్రి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ

**రామకృష్ణాపూర్ ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఫేజ్--02 పనులు తొందరలో పూర్తి కావాలని, రామకృష్ణాపూర్ కి పూర్వ వైభవం రావాలని సింగరేణి ఉద్యోగుల



కుటుంబాలు శుభిష్టంగా ఉండాలని, ఆర్కే ఓసిలో ఉన్న కనకదుర్గ దేవి ఆలయంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ దంపతులు, మందమర్రి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు అనంత చారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం గణపతి పూజ, లక్ష్మీ గణపతి హోమం ను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆ అమ్మవారి కృప,కరుణ కటాక్షాలు అందరిపై ఎల్ల వేళల ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం జి ఎల్ ప్రసాద్, డిజిఎం ఐ ఈ డి కిరణ్ కుమార్, డిజిఎం సర్వే దేశాయ్, ఎస్టేట్ అధికారిని నవనీత, ఎన్విరాన్మెంట్ అధికారి వెంకటరెడ్డి, ఏరియా హాస్పిటల్ రామకృష్ణాపూర్ డి.వై సి.ఎం.ఓ మధు కుమార్, సీనియర్ సెక్యూరిటీ అధికారి రవి,ఆర్కె ఓసీపి మేనేజర్ పంకజ్,యూనియన్ నాయకులు, ఆర్కే ఓ సి ఉద్యోగులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా మహాశివరాత్రి ఉత్సవాలు - దేదీప్యమానంగా వెలుగొందుతున్న ఆలయాలు

**లోకేశ్వరం సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలంలోని ఆయా గ్రామాలతో పాటు మండల కేంద్రమైన లోకేశ్వరంలో మహాశివరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా ఘనంగా జరుగుతున్నాయి. మహాశివరాత్రి ఉత్సవాలు నేపథ్యంలో ఆలయాలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. మండల కేంద్రమైన లోకేశ్వరం లోకేశ్వరాలయంలో గ్రామ ఆలయ కమిటీల ఆధ్వర్యంలో వేద పండితులు,బ్రహ్మశ్రీ సంతోష్ జోషి బృందం వారి కరకమలములచే శనివారం ఉదయం నుండి శాంతి పాఠము, మహా సంకల్పం,స్వామివారి ఆజ్ఞను గైకొనుటకు మహాగణపతి పూజ,గౌరీ



పూజ, త్రిశూలపూజ,స్వస్తి,పుణ్యాహవాచనము, రక్షాబంధనం,ఋత్విక్ వరణం, పంచగవ్య ప్రాచనము,అంకురార్పణ,అఖండ దీపారాధన, దేవి పూజ పర్యగ్ని కరణము,యాగశాల ప్రవేశం,ద్వారాపూజ, ధ్వజస్తంభ ఆరోహణ,సకల దేవత ఆహ్వానము,నవగ్రహ,మాత్రక వాస్తు,మోగినీ,క్షేత్రపాల-లింగతో భద్ర మండల ఆవాహన స్థాపిత పూజ,అగ్ని ప్రతిష్ట హోమాలు,బలిహారణం,హారతి,మంత్రపుష్పం,ప్రసాద వితరణ, తదితర కైంకర్య పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ,ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ.... శంభో అని వేడిన చాలు రాక్షసులకు సైతం కోరిన వరాలను కురిపించే పరమ శివునికి అత్యంత ప్రీతికరమైన శివరాత్రి ఉత్సవాలను ప్రతి ఏటా వైభవంగా నిర్వహిస్తామన్నారు. రెండవ రోజైన ఆదివారం సర్వ జగత్తుకు మూలాధారమైన శివ పార్వతుల కళ్యాణం నిర్వహించబడుతుందని,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## ఉచిత వృత్తి శిక్షణ తరగతులు ప్రారంభం

**రెబ్బెన, ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి ఏరియా మాదారం టౌన్ షిప్‌లో సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో నిర్వహించనున్న ఉచిత మగ్గం,స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులను బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం విజయ భాస్కర్ రెడ్డి మరియు సేవా సమితి



అధ్యక్షురాలు ఎం పద్మ విజయ భాస్కర్ రెడ్డి లు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి అంత గొప్ప వ్యవస్థ మరొకటి లేదన్నారు. ఉద్యోగులకే కాకుండా ప్రభావిత ప్రాంత ప్రజలకు కూడా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. మహిళలు స్వశక్తి తో ఎదిగేందుకు వృత్తి శిక్షణ లైన జూట్ బ్యాగులు, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యుటీసియన్, డ్రైవింగ్ శిక్షణలు ఇప్పిస్తుందన్నారు. శిక్షణలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా కుటుంబానికి బాసటగా నిలవాలని కోరారు. సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు ఎం పద్మ విజయ భాస్కర్ రెడ్డి గారు మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. మార్కెట్ డిమాండుకు తగ్గట్టుగా ఉత్పత్తులు తయారు చేసేలా నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు బయ్య మొగిలి, అధికారుల సంఘం ఉపాధ్యక్షుడు ఉజ్వల్ కుమార్ బెహార, నళిని నరేందర్ , పర్సనల్ హెచ్ ఓ డి ఎం శ్రీనివాస్ , సీనియర్ పర్సనల్ అధికారి డి ప్రశాంత్ , శిక్షకులు చంద్రకళ ,శైలజ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు

**- ఈ నెల 18వ తేదీ వరకు దరఖాస్తులకు అవకాశం.**

**- ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్.**

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్:**



బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న బాటనీ ఇంగ్లీష్, తెలుగు, కామర్స్, కంప్యూటర్, జువాలజీ గెస్ట్ లెక్చరర్ పోస్టులలో ఆంగ్ల మాధ్యమంలో బోధించుటకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 18వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పీజీలో 55 శాతం మార్కులతో పాటు(ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం) పీహెచ్డీ అర్హత కలిగిన వారికి ప్రథమ ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. పీహెచ్డీ లేనిపక్షంలో నెట్ అర్హత కలవారికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నెట్ తర్వాత స్లెట్ లేదా సెట్ అర్హత గల వారిని తీసుకుంటామని స్పష్టం చేశారు. పై అర్హతలు అభ్యర్థులు లేని పక్షంలో సంబంధిత సబ్జెక్టులో పీజీ చేసిన వారిని పరిగణలోకి తీసుకుంటామని చెప్పారు. డిగ్రీ స్థాయిలో బోధన అనుభవానికి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో బోధించవలసి ఉంటుందని స్పష్టం చేశారు. ఎంపికైన వారికి ఒక్కో పీరియడ్ కు 390 రూపాయల చొప్పున రోజుకు గరిష్టంగా 4 పీరియడ్లను ఇవ్వడం జరుగుతుందని, గరిష్టంగా నెలకు 72 పీరియడ్లకు గాను 28,080 రూపాయల రెమ్యూనరేషన్ లభిస్తుందని వివరించారు. ఇంటర్వ్యూలు మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల జిల్లా ఐడి కళాశాలలో నిర్వహించడం జరుగుతుంది. ఇంటర్వ్యూ నిర్వహించే తేదీ సమయం సమాచారం మీకు ప్రత్యక్షంగా ఫోన్ ద్వారా మరియు మెసేజ్ వాట్సాప్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు.గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు 1వ తరగతి నుంచి డిగ్రీ వరకు బోనఫైడ్ అండ్ కండక్ట్ సర్టిఫికెట్లతోపాటు టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ, పిహెచ్డి, నెట్, సెట్ తదితర ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ లతోపాటు ఆధార్ కార్డు, లోకల్ సర్టిఫికెట్ జిరాక్స్ ప్రతులను దరఖాస్తుతో పాటు జత చేయాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఇట్టి దరఖాస్తులను బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని కార్యాలయంలో ఈనెల 18వ తేదీ బుధవారం సాయంత్రం 4 గంటల లోపు అందజేయాలని సూచించారు. వివరాలకు సందేహాలకు 9959269975 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని తెలిపారు.

# కుల మత వర్గ విభేదాలు లేని ప్రదేశం కేవలం క్రీడా మైదానమే

**- అదనపు కలెక్టర్ పి చంద్రయ్య, ఏరియా జిఎం రాధాకృష్ణా**

**మందమర్రి, ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్.**



కుల మత వర్గ విభేదాలు లేని ప్రదేశం కేవలం క్రీడా మైదానమేనని అదనపు కలెక్టర్ పి చంద్రయ్య, ఏరియా జిఎం రాధాకృష్ణా లు అన్నారు. పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం రెండవ ఎడిషన్ చీఫ్ మినిస్టర్స్ కప్ - 2025-26 మంచిర్యాల జిల్లాస్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సెలెక్షన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య, ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ క్రీడాకారులు అన్ని క్రీడల్లో పాల్గొని తమ ఫిట్నెస్ ను సాధించుకోవాలని క్రీడలు క్రీడల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారునికి శరీరంతో పాటు మానసిక ఉల్లాసం కలిగి ఉండాలని ఆయన ఉద్ఘాటించారు. ముఖ్యంగా క్రీడ మైదానంలో వివిధ ప్రాంతాల నుండి వివిధ సంస్కృతుల నుండి విచ్చేసినటువంటి క్రీడాకారులు ఒకటిగా లక్ష్యాన్ని చేరుకోవడానికి ఏకతాటిపై సమిష్టిగా పోరాటం చేస్తారని ఆయన అన్నారు. క్రీడల వల్ల పోటీ తత్వమే కాకుండా నాయకత్వ లక్షణాలను ఆత్మ సైర్యాన్ని కలిగిస్తాయని, క్రీడాకారులందరు కూడా వివిధ క్రీడల్లో పాల్గొనాలని, అదేవిధంగా ర్యాంకుల వైపు పరిగెత్తకుండా పిల్లల్ని క్రీడల వైపు కూడా మరలిచాలని ఆయన తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం సింగరేణి ఏరియా జిఎం ఏం రాధాకృష్ణ మాట్లాడుతూ క్రీడల పట్ల సింగరేణి సానుకూలంగా స్పందిస్తుందని, సింగరేణి క్రీడలే కాకుండా రాష్ట్ర స్పోర్ట్స్ నుండి కానివ్వండి క్రీడా సంఘాలు వివిధ సంస్థలతో ఏర్పాటు చేసేటువంటి క్రీడలను కూడా తమ ప్రోత్సహిస్తున్నామని, అవసరమైన వాటికి మైదానం సౌకర్యం కల్పిస్తూ ప్రజలను ప్రోత్సహిస్తున్నామని క్రీడలను అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. నేడు గ్రామస్థాయి నుండి మండలం నుంచి కాన్స్టెన్సీ నుంచి జిల్లా స్థాయికి వచ్చినటువంటి క్రీడాకారులు ఇక్కడ తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి విజయబావుట ఎగరవేయాలని, ఓడిపోయిన వారు నిరుత్సాహతకు గురి కాకుండా తమ లక్ష్యాన్ని చేరుకోవడానికి సరైన సంకల్పాన్ని చేసుకుని క్రమశిక్షణతో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఒలంపిక్ అసోసియేషన్ కోశాధికారి కనపర్తి రమేష్ మాట్లాడుతూ క్రీడల పట్ల ప్రభుత్వం ఎన్నో జీఓ లను విడుదల చేసినప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని, ఈ విషయంలో కలెక్టర్ చొరవ చూపాలని, సింగరేణి యాజమాన్యం ప్రైవేట్ క్రీడలను కూడా ప్రోత్సహిస్తూ తమ మైదానాలకు,




కావలసిన సౌకర్యాలను కల్పిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో మంచిర్యాల జిల్లా క్రీడా పతకాన్ని ఎగరవేయాలని క్రీడాకారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పొరేషన్ ఎడి చాతరాజుల దుర్గాప్రసాద్, స్థానిక సీఐ పర్స రమేష్, ఎస్సై గోపతి నరేష్, కృష్ణవేణి టాలెంట్ పాఠశాల కరస్పాండెంట్ రామ్ వేణు, పిడి రోజా వరకుమారి, బాస్కెట్బాల్ కార్యదర్శి సుకుమార ఫ్రాన్సిస్, సీనియర్ క్రీడాకారులు కోచ్ లు, పీడీలు పీఈడీలు, మాస్టర్స్ తో పాటు పలు క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

### బెల్లంపల్లిలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులకు

# ఘన సన్మానం

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని ఐటిడిఏ రోజ్ గార్డెన్ వేదికగా శనివారం సేవాలాల్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన బంజారా సమాజ ప్రజాప్రతినిధులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బెల్లంపల్లి



నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు మరియు వార్డు మెంబర్లను సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోతు మల్లేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.? బంజారా సమాజం నుండి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు తండాల అభివృద్ధికి, సమాజ ఉన్నతికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ?త్వరలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించబోయే సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను బెల్లంపల్లి నియోజకవర్గంలో అత్యంత వైభవంగా జరుపుకోవడం పై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. బంజారా సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడుకుంటూనే, ప్రభుత్వ పథకాలను అర్హులకు అందేలా చూడాలని నేతలు ఆకాంక్షించారు. బంజారా బిడ్డలు రాజకీయంగా ఎదగడం సంతోషకరం. ప్రజలు మనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, సేవలాల్ మహారాజ్ ఆశయ సాధనలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లంబాడి తండా 'కె' సర్పంచ్ బోడ బలిరాం,పెర్కపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ జర్పుల సాయికుమార్, లంబాడి తండా 'డి' ఉపసర్పంచ్ అజ్మీర రమేష్ నాయక్, బాలాజీనాయక్, నారాయణ, మోతిలాల్, శంకర్ నాయక్, సురేష్, రజిత, నియోజకవర్గంలోని వివిధ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమాత ఆలయంలో పలు నిర్మాణ పనులకు భూమి పూజా కార్యక్రమం.

**నిర్మల్ ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్.**

లక్ష్మణచంద మండలంలోని కనకాపూర్ గ్రామంలో గల దుర్గమాత ఆలయంలో సీసీ ఫ్లోరింగ్, షెడ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేయడం జరిగింది.వాటి నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలో అప్పటి దేవదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఆధ్వర్యంలో రూపాయలు 16.50 లక్షల నిధులను మంజూరు చేయడం జరిగింది. అదే నిధులతో ఈరోజు అభివృద్ధి కార్యక్రమానికి ప్రారంభం భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సింగం పెద్ద సాయన్న, సర్పంచ్ రాజ్యలక్ష్మీ వెంకటరాజు,మాజీ సర్పంచ్ మేకల రాజేంధర్ యాదవ్,,ఉప సర్పంచ్ దూలం శ్రీనివాస్,మాజీ ఉప సర్పంచ్ చిన్న పోతన్న,వీడీసీ కోశాధికారి నర్సయ్య,పూసపత్రి సత్యనారాయణ,మేకల రాజేందర్,దుర్గమాత ఉత్సవ కమిటీ కోశాధికారి గడ్డం రమేష్,మట్టేరి రమేష్,మేకల ముత్యం,నరేష్,మధుసుధన్,ఆలయ పూజారి సంతోష్ శర్మ,కాంట్రాటర్ ఉత్తమ్ తదితరులు పాల్గొన్నారు.


### రైల్వే గేట్ తో నార్లపూర్ గ్రామస్తుల

# తిప్పలు తీరెదెప్పుడో

**- రైల్వే గేట్ కష్టాలు తొలగించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తుల ఆందోళన**

**మందమర్రి,సూర్య మేజర్ న్యూస్.**





మున్సిపాలిటీ పరిధిలోని మందమర్రి రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే గేట్ తో రైల్వే అధికారుల అశ్రద్ధ, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా తమ తిప్పలు తీరెదెప్పుడోనని గ్రామస్థులు వేచి చూస్తున్నారు. రైల్వే స్టేషన్ ఉద్భవించినప్పటి నుంచి నార్లపూర్ గ్రామం నుండి పాకిస్తాన్ క్యాంప్, మందమర్రి మండల కేంద్రానికి అనుసంధానంగా ఉన్న గేట్ మూడోవ లైన్ నిర్మాణం కారణంగా రైల్వే గేట్ ఆకస్మికంగా మూసివేయడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ప్రత్యామ్నాయ రహదారి చూపిన తరువాతనే రైల్వే గేట్ ను మూసివేయాలని డిమాండ్ చేస్తూ నార్లపూర్ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలోని రైతులు తమ వ్యవసాయ పనుల కోసం గేటు మీదుగా పంట పొలాలు, చేలకు చేరుకోవాల్సి ఉండగా, గ్రామంలో పాడి రైతులు అధికంగా ఉండగా పాడి రైతులు, పాల వ్యాపారులు, విద్యార్థులు, సింగరేణి కార్మికులు ఈ గేటు మీదుగానే ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దశాబ్దాల కాలంగా గేట్ సౌకర్యం వినియోగించుకున్న గ్రామస్తులకు ఒక్కసారిగా గేటు నిరవధికంగా మూసివేయడంతో గ్రామస్తులకు కష్టాలు వచ్చిపడ్డాయి. పట్టణానికి చేరుకోవాలంటే ఇదివరకు గేటు మీదగా రెండు కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తే పట్టణంలోని మార్కెట్ కు చేరుకొని తమ పనులు పూర్తి చేసుకొని గేట్ మీదుగా గ్రామానికి చేరుకునే వారు. ఇప్పుడు గేట్ ను మూసివేయడంతో గ్రామస్థులు గ్రామం నుండి మార్కెట్ కు వెళ్లాలంటే అందుగుల పేట, పాత బస్టాండ్, మీదుగా మార్కెట్ వరకు సుమారు ఏడు కిలోమీటర్లు తిరిగి రావాల్సి వస్తుందని, దీంతో దూర భారం పెరగడంతో పాటు సమయం వృధా అవుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రత్యామ్నాయంగా రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు గత వారం రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఆందోళనలో బాగంగా గ్రామస్థులు రైల్వే అండర్ బ్రిడ్జి పనులకు వెళ్ళే వాహనాలను అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. గ్రామస్తులు ఇబ్బందులను తీర్చేందుకు గత ఐదు సంవత్సరాల క్రితం రైల్వే అధికారులు నూతనంగా రైల్వే ఆండర్ గురించి పనులను చేపట్టారు. టెండర్ పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ నత్తనడకన పనులు ప్రారంభించినప్పటికీ, కొన్ని కారణాలతో కాంట్రాక్టర్ మారడంతో పనులను నిదానంగా చేపట్టిన మూలంగా గత నాలుగు సంవత్సరాలుగా అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు సాగుతూనే ఉన్నాయి. మూడోవ లైన్ నిర్మాణ పనుల నిమిత్తం నాలుగు రోజుల పాటు గేటు మూసివేస్తున్నామని 15 రోజులకు ముందు గ్రామస్తులకు రైల్వే అధికారులు సమాచారం అందించిన అనంతరం గేటును నిరవధికంగా ముసివేశారు. ఇదే అదునుగా భావించిన రైల్వే అధికారులు పర్మనెంట్ గా గేటును మూసివేయడంతో గ్రామస్థులు ఆందోళన బాట పట్టారు. గత నాలుగు సంవత్సరాలుగా రైల్వే అండర్ బ్రిడ్జి పనులు నత్తనడకన కొనసాగుతుండటం పట్ల గ్రామస్తులు రైల్వే అధికారులు కాంట్రాక్టర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అండర్ బ్రిడ్జి పనులు పూర్తి కాకముందే గేటును మూసివేయడం సరైనది కాదంటూ వెంటనే కొనసాగించాలని లేదంటే ప్రత్యామ్నాయంగా రహదారి సౌకర్యం కల్పించాలని భీష్మించుకున్నారు. దీనిపై స్పందించిన రైల్వే అధికారులు ప్రత్యామ్నాయ రహదారి సౌకర్యాలపై పరిశీలించి రైల్వే ఉన్నతాధికారులతో చర్చించి రహదారి సౌకర్యం కల్పనకు కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ (ఏడిఆర్ఎం) సికింద్రాబాద్ ఏ సంజీవ్ రావు, రైల్వే ఏ ఎస్సై ఎం నాగరాజు, ఏ ఎస్సై ఆర్ పి ఎఫ్ బెల్లంపల్లి మోహన్ రాథోడ్ లు (ఎన్ఐ) మూడోవ లైన్ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారికి గ్రామస్థులు వినతి పత్రం సమర్పించారు.